# స్వప్నలోకం

రచన :
శ్రీ ఎన్. కామేశ్వరరావు

ప్రతివారికి యేదో ఒక అలవాటువుంటుంది. అందులో వుద్యోగాలు చేస్తూవున్నవారికి యింకాయెక్కువ అలవాట్లు వుంటాయి. పగలు మనం ఆచరించే పనులలోనే కొన్ని కొన్ని రాత్రిళ్ళు స్వప్నలోకంలోపలవరిస్తూవుంటాము. యీ అలవాటు చాలామందిలో వుంటుంది. కొందరు పలవరిస్తే దొంగలు పడ్డంత అడావుడి అవుతుంది. మరికొందరు పలవరిస్తూవుంటే నిద్దర పోతూవున్నవాళ్లు జడుసుకుంటారుకూడాను. ఆలాగే యీ మధ్యను నేనుకూడా అలవాటులో ఒక చిన్న పొరపాటు చేసాను. అది యెంతవరకూ వచ్చిందో యీ కథ చదివితే మీకే తెలుస్తుంది.

అవి నేను పోస్టాఫీసులో వుద్యోగం చేస్తువున్న రోజులు. యిప్పటికిసరిగా సంవత్సరంన్నర అవుతుంది సార్టింగు క్లార్కుగా ప్రవేశించి హోటల్సులేని ఆ అర్ధాన్నపు అడవిలో ఒక్కడినే వంటచేసుకుని ఆఫీసు పనులు చేసుకోలేను కదా అని వుద్యోగం అయిన మూడు నెలలకే రాజమ్మ అనే ముద్దుల భరిణను పెళ్ళిచేసుకున్నాను— (అంటే మావాళ్ళు పెళ్ళిచేసేరు) ముద్దుల భరిణ అంటే పెళ్ళాం, బెల్లం ముక్క అన్న సామెతప్రకారం అన్నాను. అంత అందమైనది కాకపోయినా నా అందానికి దాని అందం సరిపోతుందిలెండి.

నేను పనిలో జాయిన్ అయిన మొదటి రోజునే మా పోస్టు మాష్టరుగారు బ్రాంచి ఆఫీసుల సార్టింగు లిస్టు, మెయిలు సార్టింగు లిస్టు నా చేతికిచ్చి, యివి బాగా కంఠోపాఠం చెయ్యోయి నాకు సార్టింగులో చాలా వుపయోగిస్తుంది అని చెప్పేరు. నిజంగా మా పోస్టుమాష్టరుగారు దేవుడనే చెప్పుకోవాలి. ఎందుచేతనంటారా? రోజూ నేను యెన్ని వుత్తరాలు మిస్సెంటు చేసినా ఆయన యేమీ అనేవారుకాదు.

యెలాగో ఆఫీసులో పని మెల్లగా ముగించుకుని యింటికివచ్చే వూర్ల పేర్లన్నీ (సార్టింగు లిస్టులోనివి) వర్ణించుకునేవాడిని. వెధవది యెన్నిసార్లు చదివినా జ్ఞాపకం వుండేవికావు. నేను స్కూలుఫైనలు క్లాసులోనికి వచ్చేటప్పటికి జ్ఞాపకశక్తి పూర్తిగా తగ్గిపోయింది. వెధవ పొడుం పీల్చవద్దురా! అని యెన్నిసార్లు మా పిచ్చయ్యశాస్త్రి చెప్పినా మానేవాడినికాదు. అందుకే అభ్యాసం కూసువిద్యా అన్నారు. బడిలోనే యీదురలవాట్లు అనుకుంటే ఆఫీసులో గుమస్తాలకికూడా అదే అలవాటు. 'నశ్యం పండితలక్షణం' అంటూ వుండటమును పండితులు పామరులుకూడా ఒకపట్టు లాగటమును బాగా అలవాటయి పోయింది. అవును మరి! అర్ధణా పొడుంకొంటే ఒకరోజల్లావస్తుంది. ఒక కేప్సెటన్ సిగరెట్టుపెట్టె కొనాలంటే పదిఅణాలు టంగుమని చెల్లించాలి. యింతో అంతో పోస్టాఫీసు వుద్యోగంచేస్తూ వాచీ పెట్టెలు కాల్చలేము కదా!

ఇంతెందుకు! నాపెళ్ళానికున్న తెలివి తేటలు నాకులేవంటె నమ్మండి! ఒకసారి నాకు వంకాయకూరమీద మనస్సుపోయి, యేమే రాజా! యివ్వాళ మానాపురం సంతనుంచి మంచి ముర్వంకాయలు తెచ్చేను. గుత్తివంకాయకూర బాగా మెంతిపెట్టి వండివే అన్నాను.

అదేమిటండీ? అట్లామాట్లాడుతారు? గుత్తివంకాయేమిటి? ముర్వంకాయ అనండిఅంది.

యేంచెయ్యను! నాతప్పుకి నాలిక కర్చుకుని వూరకున్నాను.

ఆరోజు సోమవారం అవడంచేత ఆఫీసులో పని చాలా జోరుగావుంది. యెలాగో సాయంత్రం ఏడుగంటలకి మెయిల్సు క్లోసుచేసుకుని అలసిసొలసి యింటికివచ్చేను. రాగానే మా ఆవిడ అందిచ్చిన నీళ్ళతో కాళ్ళుకడుక్కుని భోజనంచేసి వరండాలో చల్లగా గాలివేస్తూవుంటే మంచం వేసుకు పడుకున్నాను. మా శ్రీమతి యెప్పుడువచ్చి నాప్రక్కను పడుకుందో నాకు తెలివిలేదు. అప్పుడప్పుడు ఆనిద్దట్లో నా చేతికి యేదో మెత్తమెత్తగా తగుల్తూవుంటే తలగడాయేమో అనుకుని ఊ! ఊ! అంటూ ముసుగుతన్ని పడుకునేవాడిని. ఆనిద్దరమత్తులో మాపోస్టాఫీసు, వుత్తరాలకట్టలు గోనెసం





ఆర్యా! గుడియాత్తం పట్టణంలో S మార్కు బీడి ఫ్యాక్టరీ వారిచేత స్వచ్ఛమైన, మనోహరమైన, పొగాకుతో తయారుచేయబడి పరిమళమునకు, ఆరోగ్యమునకు, రుచికి, నాణ్యమునకు వన్నెకెక్కి ప్రజాదరణపొంది యీ ప్రాంతములో యస్ S బీడిలు అనే పేరుతో 20 సం॥ నుండి ప్రసిద్ధి జెందియున్నది. సదరు S మార్కు డిజయినును పేటెంటుడిజయిన్సు ఆక్టు 1940 ప్రకారము రిజిష్టరు నెం 10907 న కాబడింది.

మా యస్. బీడీలను ప్రతిబీడీ దుకాణములలో 25 బీడీలుగల కట్ట 0-3-0, 2 బీడీలు 0-0-3 చొ॥ అమ్మబడును. కాబట్టి మాయభిమానులు విరివిగాకొని ప్రోత్సహింప ప్రార్థన, జాగ్రత! నకలురకముల కొని మోసపోకుడు. జాగ్రత !!

యస్. బీడీ ఫ్యాక్టరీ, గుడియాత్తం (మదరాస్)

చులు యివే నాకు స్వప్నంలో జ్ఞాపకాని వచ్చేయి. మతిలేని ఆలోకంలో నేను చల్లపేట జక్కువ, చల్లపేట జక్కువ అంటున్నాను, యెన్నిసార్లు చల్లపేట వుత్తరాలు జక్కువలో వెయ్యాలని చెప్పినా మాపోష్టుమేను రాయప్ప మరడాంలో పడేసేవాడు.

చల్లపేట యేమిటండీ మీ మొఖం? యిది పందిరమంచం. పోష్టాఫీసు కాదు అంటోంది మారాజా. అబ్బా! జక్కుప తరువాత జయితోయి! యెన్నిసార్లు అని చెప్పను నీకు? రోజూ యిదేపాట! అంటున్నామళ్ళా. మాసన్యాసప్పడికి యెన్నిసార్లు చెప్పినా జక్కువ తరువాత యేమిటండీ! అని అడుగుతాడు. బి. జీ. లకి వెళ్ళవలసిన వుత్తరాలమీద ముద్దర్లు కొట్టలేదేమి అప్పారావు! అంటూ వుత్తరముల మీద ముద్దర్లు గుద్దడం అనుకుని ప్రక్కనున్న పెళ్ళాం గుండెలమీద ఒక్కగుద్దు గుద్దేసాను. అమ్మో!...యిదేమిడండీ నాగుండెలమీద కొట్టేస్తున్నారు? యిదేమి Rubber Pad అనుకున్నారాయేమి? బాగుంది మీపోష్టాఫీసు వుద్యోగమును! అంటూ నాచేయి పట్టుకుంది. అప్పుడు తెలివితెచ్చుకుని అయ్యో! యెంతపని జరిగిందే రాజా! నీమెత్తని హృదయం యెంతగా బాధపడిందో పాపం! అలవాట్లో పొరపాట్లు జరుగుతూ వుంటాయి. మరేమీ అనుకోకుఅన్నా. చాల్లెద్దురూ! మీరెప్పుడూ యింతేను అంటూ నాప్రక్కకు వాలింది.


## Makers of Quality

TRI - COLOUR — HALF TONE — LINE BLOCKS

(SCREENS UP TO 200 & SIZES UP TO 20 X 16)

BLOCKS FROM COLOUR

TRANSPARANCY A SPECIALITY.

Estd. 1890 * Phone 3202

M. C. APPASAWMY CHETTY & CO.,

14, JONES STREET, MADRAS-1.